కథా నిలయం

# జగమంత కుటుంబం

**- పెన్మెత్స శ్రీకాంత్‌రాజు**




ఉగాది పోటీలో ఎంపికైన కథ

"ఏమండీ... ఇట్రండి..." ఆత్రుత నిండిన గొంతుతో పిలిచింది సునంద.

"ఏమైయింది..." ఇంట్లోంచి బయటకొస్తూ అడిగేడు రాజేష్.

"ఇక్కడ చూడండి! కొబ్బరి చెట్టు ప్రక్కన... నల్ల పిల్లి పిల్లల్ని పెట్టింది. ఎంత బుజ్జిగా ఉన్నాయో చూడండి. గులాబి రంగు నోటితో, ఊలు బంతుల్లా..." తన్మయత్వంగా వాటిని చూస్తోంది సునంద.

"ఏమిటో అనుకున్నాను! పిల్లిపిల్లలా..."

"పిల్లి పిల్లలా అని అంత తేలిగ్గా అంటారేమిటండి... మరో జీవికి జన్మనివ్వటం ఎంత అదృష్టం. ఆ పసివి చూడండి ఎంత ముద్దొస్తున్నాయో?!..." మురిపెంగా అంది సునంద.

భార్య వంక జాలిగా చూసాడు రాజేష్.

"వాటికి పాలు ప్లేట్‌లో పోసిపెట్టు... తాగుతాయేమో..." భార్య భావాల్ని సపోర్ట్ చేస్తూ అన్నాడు.

"అంత చిన్న పిల్లలు మనం పోసిన పాలు త్రాగలేవు. వాళ్ళమ్మ దగ్గర త్రాగుతాయి. పాపం, ఆ నల్ల పిల్లి ఎంత ప్రసవ వేదన పడిందో వీటిని కనడానికి! ఎప్పుడు ఆహారం తిందో ఏమో..." అంటూ ఇంట్లోకెళ్ళి పాలు పళ్ళెంలో పోసి తెచ్చింది.

ఆ పాలని నల్లపిల్లి ఆత్రంగా చప్పరించేసి... తన పిల్లల దగ్గరకు చేరి పాలివ్వసాగింది.

ఆ దృశ్యాన్ని తన్మయత్వంగా చూస్తూ... "ఆ పిల్లిపాటి అదృష్టం లేదు నాకు..." అనుకుంటూ నిట్టూర్చింది సునంద.

భార్య ముఖంలోని హావభావాలను అర్థంచేసుకుని... "పిల్లలంటే నీకు అంత పిచ్చేంటి నందూ... అయినా నేనే నీకు పిల్లాడ్ని! ఈ ఒక్క పిల్లాడు చాలడూ నీకు?!..." సునంద దగ్గరకు జరిగి... ఆమె మెడ వంపులో ముఖం పెట్టుకుని మృదువుగా అన్నాడు రాజేష్.

సుడులు తిరుగుతున్న కన్నీటిని భర్త కంట పడకుండా జాగ్రత్త పడుతూ మౌనంగా ఉండిపోయింది సునంద.

సునందా రాజేష్‌లకు పెళ్ళి జరిగి పన్నెండేళ్ళు దాటుతోంది. ఇంకా పిల్లలు లేరు. పిల్లలకోసం వాళ్ళు చెయ్యని ప్రయత్నాలు లేవు. సునంద గర్భాశయం చాలా చిన్నదని, అండాల నాణ్యత కూడా సక్రమంగా లేకపోవటంతో ఆమె గర్భం దాల్చలేకపోతున్నదని తేల్చారు డాక్టర్లు.

రాజేష్‌లో ఏవిధమైన లోపం లేదని అర్థంచేసుకున్న సునంద అతన్ని వేరే విధంగా తండ్రి అవమని ప్రోత్సహించింది. డాక్టర్లు కూడా చాలా పద్ధతులు సూచించారు. దాత అండాలతో గర్భాశయం అద్దెకు తీసుకుని బిడ్డను కనొచ్చని కూడా చెప్పేరు. కాని రాజేష్ ఒప్పుకోలేదు.

"నాకు బిడ్డ అంటూ ఉంటే... వాడికి నువ్వే తల్లివి కావాలి. అలా కుదరని పక్షంలో నాకు బిడ్డలు అక్కర్లేదు! నీ తరపునుండి కాని నా తరపునుండి కాని ఎవరైనా ఇవ్వడానికి సిద్ధపడితే దత్తత తీసుకుందాం. లేకపోతే ఏదైనా అనాథాశ్రమం నుండి తెచ్చుకుందాం. అంతే..." ఖచ్చితంగా చెప్పేసాడు రాజేష్.

సునందకు ఆమె తండ్రి ఇచ్చిన ఆస్తి చాలా ఉంది. ఇంజనీర్ అయిన రాజేష్ బాగానే సంపాదిస్తున్నాడు. అతనిక్కూడా చాలా ఆస్తి ఉంది.

నగరం నడిబొడ్డున పదిహేను వందల గజాల స్థలంలో అందమైన చిన్న భవంతి వాళ్ళ నివాసం. ఇంటి చుట్టూ ఉన్న విశాలమైన స్థలమంతా కొబ్బరి, మామిడి, సపోటా లాంటి చెట్లతో... రకరకాల పూల, కూరగాయల మొక్కలతో నిండి నందన వనాన్ని తలపింప చేస్తుంది.

పల్లెలో వాళ్ళకు వ్యవసాయ భూములున్నాయి. సిటీలో రెండు అపార్ట్‌మెంట్లున్నాయి. నాలుగైదుచోట్ల ప్లాట్లున్నాయి. ఇంకా బ్యాంక్ బ్యాలెన్స్, బంగారం... వాళ్ళ ఆస్తి విలువ మూడు కోట్లకు పైమాటే...

కోటీశ్వరులైన ఆ దంపతులకు బిడ్డని దత్తత నివ్వాలని వారి బంధువుల్లో చాలా మంది ప్రయత్నిస్తున్నారు.

కాని సునందకి అలా ఇష్టం లేదు.

"ఏ జన్మలో ఏ పాపం చేసానో! ఈ జన్మలో మాతృత్వానికి నోచలేదు. ఓ తల్లీబిడ్డని విడదీసి పాపం మూటగట్టుకోలేను. పెంచుకోవటం అంటూ జరిగితే ఓ అనాథ బిడ్డనే పెంచుకుంటాను..." తనకు బిడ్డని దత్తత ఇవ్వాలని ఆశిస్తున్న తన బంధువులకు తేల్చి చెప్పింది సునంద.

రాజేష్‌కి పిల్లల గురించి అంత పట్టింపు లేదు. పిల్లలు లేరన్న బాధ కూడా అతనికి పెద్దగా లేదు. సునంద అంటే ప్రాణం అతనికి. ఆమె సంతోషంగా ఉండటమే అతనిక్కావలసింది.

"ఇంటి పేరువాడు... రక్త సంబంధీకుడు... తమ్ముడి కొడుకుని దత్తుకు తీసుకోమని..." రాజేష్ తల్లిదండ్రులు పోరుతున్నారు.

'పెంచేది సునందే కాని నేను కాదు కదా! నాకింత తీరికా, ఓపికా రెండూ లేవు. అయినా తమ్ముడి పిల్లలు పెద్దవాళ్ళయిపోయారు. సునంద చిన్న పిల్లల్ని పెంచుకుందాం అంటోంది... నా దగ్గర పెరగకపోయినా తమ్ముడి కొడుకు నా కొడుకే కదా...' వాళ్ళకి నచ్చచెప్పేడు రాజేష్.

ఈమధ్య సునందకి పిల్లల మీద ఆపేక్ష మరింత ఎక్కువైయింది. తల్లి కాలేకపోతున్నానని తరచూ కన్నీళ్ళు పెట్టుకోవడం. దిగులుగా ఉంటున్న సునందని చూసి "ఇక ఆట్టే ఆలస్యం చేయకుండా ఎవర్నయినా తెచ్చి పెంచుకోవాలని..." అనుకున్నాడు రాజేష్.

అదే మాట సునందతో అన్నాడు.

బాధగా చూసిందతని వైపు సునంద.

"ఇక నాకు పిల్లలు పుట్టరే!?..." కనులలో సుళ్ళు తిరుగుతున్న కన్నీరు చెంపలపై జారింది.

"నావల్ల మీకు తీరని అన్యాయం జరిగిపోయింది. ఈ గొడ్డుమోతువల్ల మీరు, మీ రక్తం

పంచుకుని పుట్టే బిడ్డకు నోచుకోకుండా పోయారు...” సునంద గొంతు వణికింది.

మాన్పడిపోయాడు రాజేష్.

“పిల్లీ, కుక్కా లాంటి జంతువులకు కూడా మాతృత్వాన్ని ప్రసాదిస్తోన్న దేవుడు... ఏం పాపం చేసానో... ఆ అదృష్టాన్ని నాకు దూరం చేసాడు...” రెండు చేతుల్లో ముఖం దాచుకుని రోధించసాగింది సునంద.

భార్య భుజాల చుట్టూ చేతులేసి... “నందూ... ఊరుకో... ఊరుకోమన్నానా?!” అనునయంగా అన్నాడు రాజేష్.

“దేనినైనా ప్రాక్టికల్‌గా ఆలోచించాలి! ఇంతలా బేలవై పోకూడదు. చూడు పిల్లలు లేకపోతే జీవితమే లేదా?! ఇదేం మూర్ఖత్వం?!...” ఆమె కనులు తుడిచాడు.

“పిల్లలు జీవితంలో ఓ భాగం! కాని జీవితమే పిల్లలు కాదు. పిల్లలు భార్యాభర్తల మధ్య బంధాన్ని దృఢం చేస్తారు. చాలా జంటలు విడిపోకుండా ఉన్నారంటే అందుక్కారణం పిల్లలే!

కాని మన విషయంలో అది నిజం కాదు. భార్యాభర్తలుగా ఒక్కటయిన దగ్గర్నుండి ఒకరికోసం ఒకరు బ్రతుకుతున్నాం. ఎంతో అన్యోన్యంగా, సంతోషంగా సంసారం సాగిస్తున్నాం... అవునా?! కాదా?!...”

అవునన్నట్టు తలూపింది సునంద.

“పిల్లలు కలగకపోవటం అనేది ప్రత్యుత్పత్తి వ్యవస్థ ఆరోగ్యం మీద ఆధారపడి ఉంటుంది. శరీరంలో ఇతర భాగాలకు అనారోగ్యం కలిగినట్టే కొందరికి ఈ భాగాలలో అనారోగ్యం ఉండొచ్చు... లోపాలుండొచ్చు! దాన్ని అర్థంచేసుకోవాలి. అంగీకరించాలి! పిల్లల్ని కనడం ఓ గొప్ప కార్యంలా, కనలేకపోవడం ఓ శాపంలా భావించడం తగదు! శరీరంలోని కిడ్నీ, కళ్ళూ లాంటివి పాడైతే వేరెవరివో పెట్టుకోవడం లేదూ?! అలాగే పిల్లలు లేకపోతే ఎవరినైనా పెంచుకోవాలి. అందులో న్యూనత ఏముంది?!”

తనని అమితంగా ప్రేమించే జీవన సహచరుడు చెపుతున్నది న్యాయంగానే అన్పించసాగింది సునందకు.

“ఎవర్ని తెచ్చి పెంచుకుందాం అంటారో... నీ ఇష్టం! ఎవర్ని తెచ్చుకున్నా నేను ఆనందంగా ఆహ్వానిస్తాను. ఆ తర్వాత నువ్విలా దిగులుగా ఉండకూడదు సుమా!...” నవ్వేడు రాజేష్.

* * *

ఓ చిన్నారిని తమ జీవితంలోకి ఆహ్వానించడానికి మానసికంగా సిద్ధమైపోయింది సునంద!

ఆల్బమ్‌లోంచి రాజేష్ చిన్ననాటి ఫొటోలు బాగున్నవి రెండు తీసుకుని తన పర్స్‌లో ఉంచుకుంది. కొంచెం అతని పోలికలున్న వాళ్ళని ఎంచుకుందామని సునంద ఆశ!

ఇద్దరూ కలిసి ఆ ఊర్లోని రెండుమూడు అనాథాశ్రమాలకు వెళ్ళారు. కాని వాటిలో సునంద కోరుకున్నట్టున్న పిల్లలు లేరు. ఎవరూ నచ్చలేదామెకు.

రాజేష్ కొలీగ్స్ ఎవరో చెప్పారు... ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న అనాథాశ్రమం గురించి.

రాజేష్ సునందా వెళ్ళారక్కడికి. అదొక స్లమ్ ఏరియా. రోడ్డు మురిక్కాలువను తలపింప చేస్తోంది. వీధి కూడా వరుసావాయా లేకుండా వంకరగా అడ్డదిడ్డంగా కట్టిన రేకుల షెడ్డులతో, పాకలతో ఉంది. తమ వీధిలోంచి కారు వెళ్ళడాన్ని వింతగా చూడసాగారు జనం. దారిలో ఎదురైన ఓ యువకుడిని అడిగేడు రాజేష్...

“అనాథాశ్రమం ఇటేనా?!...” అని.

“ఇటే...కొంచెం ముందుకెళ్ళి కుడివైపుకు తిరగండి. ఎదురుగా కన్పిస్తుంది...” అన్నాడా యువకుడు.

ఆ యువకుడు చెప్పినట్టు ప్రయాణించి... ఆ అనాథాశ్రమం చేరి... ఆశ్చర్యపోయారిద్దరూ... అదొక పూరిగుడిసె! పది మంది పిల్లలు ఓ గదిలో గోల గోలగా ఆడుకుంటున్నారు.

కారులోనుండి దిగిన వీళ్ళిద్దర్ని చూసి ఓ యాభై ఏళ్ళావిడ బయటకొచ్చింది.

“ఏం కావాలి?!...” అడిగిందావిడ.

“ఇది అనాథాశ్రమమే కదా!...” అడిగాడు రాజేష్.

“అవును...”

“మేము ఓ పిల్లాడిని దత్తత చేసుకుందాం అనుకుంటున్నాం... నచ్చితే...” అన్నాడు రాజేష్.

ఆ ముసలావిడ ముఖం ప్రసన్నంగా మారింది... “రండి...” మర్యాదగా ఆహ్వానించింది.



“మీలా ఎవరైనా దత్తత తీసుకున్నప్పుడు సంతోషంగా ఇచ్చిన విరాళాలతోనే ఈ అనాథ పిల్లలకి కాస్త తిండి పెడుతున్నాను. డబ్బున్న మారాజులా ఉన్నారు. దయచేసి విరాళం ఘనంగా ఇవ్వండి...”

అక్కడ ఉన్నవి రెండే గదులు. ఓ గదిలో పిల్లలున్నారు. మరో గదిలో టేబులు, కొన్ని కుర్చీలు ఉన్నాయి.

కూర్చున్నాక రాజేష్ వివరాలు అడిగిందావిడ.

అతను చెప్పింది విని సంతృప్తురాలై... పిల్లల్ని చూపించడానికి ఉద్యుక్తురాలైయింది ఆ ఆశ్రమ నిర్వాహకురాలు.

“ఇంత మారుమూల నిర్వహిస్తున్నారెందుకు... ఈ ఆశ్రమం...” ఉండబట్టలేక అడిగింది సునంద.

ఆవిడ నవ్వి అంది... “నిధుల కొరత! కనీస వసతులున్న భవనం కావాలంటే వెయ్యి రూపాయలు అద్దె ఇవ్వాలి. ఈ పదిహేను మంది పిల్లలకు కనీసం ముగ్గురు ఆయాలు కావాలి. మా నాన్న మొదలుపెట్టిన పనిని మధ్యలో వదిలేయలేక... ఇలా నడుపుతున్నాను. పిల్లలందర్నీ మీకు చూపెడతాను. నచ్చిన వాళ్ళను తీసుకెళుదురుగాని...”

అయిదేళ్ళనుండి నెలల పిల్లల వరకూ చూపించిందావిడ. ఓ అమ్మాయికి నాలుగేళ్ళ వయసు ఉంటుంది... బాగా మెల్ల! ఓ అబ్బాయి కారు నలుపు. మరో కుర్రాడికి ఎడమ చెయ్యి మోచేతి వరకే ఉంది. మోచేతి దగ్గరే చిన్న చిన్న వేళ్ళున్నాయి. ఎవరి ముఖంలోనూ సునంద ఆశించిన కళాకాంతి లేవు!

“ఇంకెవరూ లేరా?!...” నిరాశగా అడిగింది సునంద.

“పది నెలల బాబున్నాడు... నిద్రపోతున్నాడు...” ఇంటి చూరుకు కట్టిన గుడ్డ ఉయ్యాలలో నిద్రపోతున్న బాబు దగ్గరకు తీసుకెళ్ళింది.

వాడిని తట్టి లేపిందావిడ. వాడు ఉయ్యాలలోనే మెల్లగాలేచి కూర్చున్నాడు. ముఖం చిట్లించుకుని కళ్ళు నులుపుకున్నాడు. క్రొత్త వ్యక్తులైన రాజేష్ సునందల వైపు ఓ నిమిషం తేరిపార చూసి... చిన్నగా నవ్వేడు.

సునంద కడుపులో ఏదో ప్రేగు కదిలినట్టన్పించింది.

ఆ పిల్లవాడు సునంద కోరుకున్నట్టున్నాడు. రాజేష్ పోలికలు చాలా ఉన్నాయి. ముఖం ఆ నవ్వు! అచ్చంగా రాజేష్ నవ్వే!

పర్స్‌లో ఉన్న ఫొటోలు తీసి పోల్చింది సునంద. ఆ పిల్లవాడికి రాజేష్ పోలికలున్నాయి అని నిర్ధారణకొచ్చి... “వీడే మన కొడుకు...” అంది రాజేష్ చేతిని గట్టిగా పట్టుకుని.

రాజేష్ నవ్వేడు.

సునంద ఆ బాబు దగ్గరకెళ్ళి వాణ్ణి ఎత్తుకుంది. చిత్రంగా ఆ బాబు అలాంటి స్పర్శకోసమే ఎదురుచూస్తున్నవాడిలా ఆమెని హత్తుకుపోయాడు. సునందకి ఆనందమో దుఃఖమో అర్థంకానట్టు... కళ్ళల్లోకి నీళ్ళూరేయి.

“ఇప్పుడే వీడిని ఇంటికి తీసుకుపోదాం...” అంది సునంద. బాబుని ఒక్క క్షణం కూడా వదలాలన్పించడం లేదామెకు.

“కుదరదమ్మా... దత్తత అయ్యాకే తీసుకెళ్ళాలి...” ఆశ్రమ నిర్వాహకురాలు చెప్పింది.

“రెండుమూడు రోజుల్లో దానికి ఏర్పాట్లుచేస్తాను. ఈ బాబుని ఇక ఎవరికీ ఇవ్వకండి...” ఆవిడ చేతిలో ఐదొందల నోటు పెట్టి అన్నాడు రాజేష్.

ఆవిడ ముఖం విప్పారింది.

“మీలా ఎవరైనా దత్తత తీసుకున్నప్పుడు సంతోషంగా ఇచ్చిన విరాళాలతోనే ఈ అనాథ పిల్లలకి కాస్త తిండి పెడుతున్నాను. డబ్బున్న మారాజులా ఉన్నారు. దయచేసి విరాళం ఘనంగా ఇవ్వండి...” ప్రాధేయపడిందావిడ.

తలూపేడు రాజేష్.

ఆ బాబుని వదల్లేక వదల్లేక వదిలింది సునంద.

మర్నాడు రాజేష్ ఆఫీసుకు వెళ్ళేక, బాబుకి బట్టలు, బొమ్మలు, చాక్లెట్లు, బిస్కెట్లు తీసుకుని ఆటోలో అనాథాశ్రమానికి వెళ్ళింది సునంద.

ఆ బాబుకి తను తెచ్చిన బట్టలేసి... బొమ్మల వాడికి ఆడుకోవటానికిచ్చి... చాక్లెట్లు, బిస్కెట్లు వాడితోపాటు అక్కడున్న పిల్లలందరికీ పెట్టింది.

అలా ఓ రెండు గంటలు అక్కడ గడిపింది.

సునంద బాబుతో ఆడుతుంటే మిగతా పిల్లలు ఆమె చుట్టూ చేరి అబ్బురంగా చూడసాగారు.

రెండురోజులు అనుకున్న దత్తతకు పది రోజులు పట్టింది.

ఈ పది రోజులు సునంద క్రమం తప్పకుండా ఆశ్రమానికి వెళ్ళేది. ఆ బాబుతోపాటూ మిగతా పిల్లలు కూడా సునందకి మాలిమి అయ్యారు. ఆ పిల్లలందరూ ఆమె చేత కథలు చెప్పించుకుని వినేవారు. తనకు గుర్తున్న రైమ్స్‌లాంటివి ఆమె వాళ్ళకు నేర్పించేది. తను తెచ్చిన పండ్లు, తినుబండారాలు వాళ్ళకు పంచేది సునంద.

(మిగతా 27వ పేజీలో)

టూరిజం బోర్డు ఏరియా డైరెక్టర్ (పశ్చిమ ఇండియా) రెబెక్కాలిమ్ లెక్కల ప్రకారం సింగపూర్‌లో 120 దేశాలకు చెందిన 86వేలమంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో మొదటి ఐదు ర్యాంకుల్లో భారతీయులే ఉండటం విశేషం. ముఖ్యంగా గుజరాత్ నుంచి సింగపూర్‌కు విద్యాభ్యాసం కోసం వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోన్న నేపథ్యంలో ఈమధ్యే అహ్మదాబాద్‌లో ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను సింగపూర్ టూరిజం బోర్డు నిర్వహించింది.

### భవిష్యత్‌పై దృష్టి


ఎస్‌టిబి 2008లో పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు సరికొత్త పథకాలనూ రూపొందిస్తోంది. ప్రపంచ పర్యాటక దేశాల్లో మొదటి స్థానానికి చేరుకున్న 'ద్వీప' దేశం సింగపూర్ కావడం, పర్యాటక రంగంలో ఆ దేశం సాగిస్తోన్న కృషిని అంచనా వేసుకోవచ్చు. సింగపూర్‌ను సందర్శించే ప్రతి ఒక్కరికీ మధురానుభూతలు కలిగేలా ఎప్పటికప్పుడు ఎస్‌టిబి ఏర్పాట్లను ఆధునీకరిస్తోంది. ప్రతినిత్యం కొత్తదనం కనిపించేలా, పర్యాటకులను మైమరిపించేలా ముస్తాబవుతూనే ఉంది. విందు, వినోదం, షాపింగ్ తదితర ఏర్పాట్లకు ఎప్పటికప్పుడు ఆధునిక హంగులు అద్దుతోంది. మొదటిసారి వచ్చే పర్యాటకులు మళ్లీ మళ్లీ సింగపూర్‌కే రావాలన్నట్టుగా అక్కడి సుందర దృశ్యాలు, ప్రదేశాలు కొత్తదనాన్ని సంతరించుకుంటున్నాయి.

'రాబోయే రోజుల్లో పర్యాటకులను మరింత ఆహ్లాద పర్చడానికి జెయింట్ అబ్జర్వేషనల్ వీల్, ఫార్ములా వన్ రేస్, రెండు ఆధునిక రిసార్ట్‌లను అందుబాటులోకి తెస్తున్నాం. సెంటోసాలోని రిసార్ట్ వరల్డ్, యూనివర్శల్ స్టూడియోస్, సింగపూర్ థీమ్ పార్క్, ది క్వెస్ట్ మెరైన్ లైఫ్‌పార్క్, ది ఎక్వేరియస్ వాటర్ పార్క్, ఎక్స్‌పీరియన్షియల్ మ్యూజియం తదితర ఆకర్షణలు ఇప్పటికే పర్యాటకులను కట్టి పడేస్తున్నాయి' అంటున్నాడు సియూ కెంగ్ కాంగ్.

'హైద్రాబాద్ నుంచి సింగపూర్‌కు వెళ్లే పర్యాటకుల సంఖ్యను మరింత పెంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం. పర్యాటకులను అలరించేందుకు మరిన్ని ప్రాజెక్టులను ప్రకటించబోతున్నాం. సింగపూర్ ఎయిర్ లైన్స్‌తో కలిపి చేపట్టబోయే కొత్త ప్రాజెక్టుల ప్రచారాన్ని నిర్వహించబోతున్నాం' అంటున్నాడు సదరన్ ఇండియా ఏరియా డైరెక్టర్ కిరణ్ భండారీ.

★





(9వ పేజీ తరువాయి)

ఆరోజు దత్తత స్వీకారం పూర్తయింది. బాబుకి ఆకాష్ అని పేరు పెట్టారు. ఆకాష్‌ని గుండెలకు హత్తుకుని... "ఇక నువ్వు నా కొడుకువి. నేను నీకు అమ్మని..." గర్వంగా అనుకుంది సునంద.

అనాథాశ్రమానికి పదివేలు విరాళంగా ఇచ్చాడు రాజేష్. మిఠాయిలు తెచ్చి పిల్లలందరికీ పంచింది సునంద.

"ఆకాష్... అందరికి టాటా చెప్పమ్మా! మనింటికి వెళ్ళిపోతున్నాంగా... టాటా చెప్పు" అంది సునంద.

ఆకాష్ ఎడమ చేతిని అటూఇటూ ఊపసాగాడు.

"నా చిట్టి తండ్రీ..." సునంద ప్రేమగా వాడిని ముద్దాడింది.

అక్కడున్న పిల్లలందరి వైపు ప్రేమగా చూస్తూ... "బై... బై..." అని చెప్పి వెనుదిరిగింది సునంద.

రెండడుగులు వేసేక ఎవరో తన పవిట కొంగు పట్టి ఆపినట్టన్పించి వెనక్కు తిరిగింది. అక్కడ... ఆ మెల్లకన్ను అమ్మాయి... ఆ నల్లటి అబ్బాయి... ఇంకా ఇద్దరు ముగ్గురు ఆమె పవిట కొంగు పట్టుకుని ఉన్నారు.

వాళ్ళు ఎందుకు తనని ఆపారో అర్థంకాక ప్రశ్నార్థకంగా వాళ్ళవైపు చూస్తూ... "ఏమిట్రా..."అంది సునంద.

"అమ్మా... మమ్మల్ని తీసుకెళ్ళవూ?!..." ఆ మెల్లకన్ను అమ్మాయి ముద్దుముద్దుగా... ఆశగా అడిగింది.

"ఆకాష్‌కే గాని... మాకు నువ్వు అమ్మవు కావా?!..." అని ప్రశ్నిస్తున్నట్టున్నాయి వాళ్ళ చూపులు.

"అమ్మా నేనూ వస్తాను..." ఆ నల్లటి అబ్బాయి గారాలు పోతున్నాడు.

అయోమయంగా భర్త వైపు చూసింది సునంద.

"మీ అందర్నీ తర్వాత తీసుకెళతాం... సరేనా..." అన్నాడు రాజేష్ పిల్లలతో.

షాక్‌లోంచి తేరుకుని... "అవును మళ్ళీ వచ్చి మిమ్మల్ని తీసుకెళతాం..." అంది సునంద. ఆమె గొంతు ఆమెకే కృతకంగా అన్పించింది.

అపనమ్మకంగా... నిరాశగా చూస్తున్న వాళ్ళని అలానే వదిలేసి సునంద కారెక్కింది.

ఇంటికి చేరిందే కాని, "అమ్మా..."అన్న వాళ్ళ పిలుపు... "మమ్మల్ని తీసుకెళ్ళవా?!..."అని ఆశగా వాళ్ళడిగిన తీరు పదే పదే గుర్తురాసాగింది సునందకు.

ఆ రాత్రి సునందకు నిద్రలేదు. వాళ్ళ బెడ్‌రూంలో గోడ మీదున్న 'వసుధైక మాత' మదర్ థెరెసా నిలువెత్తు పటం బెడ్ లైట్ వెలుతురులో కూడా దేదీప్యమానంగా మెరిసిపోతూ... 'మాతృత్వం' అనే పదంలో దాగి ఉన్న నిగూఢమైన అర్థాన్నేదో వివరిస్తున్నట్టన్పించసాగింది సునందకు.

తెలతెలవారుతోండగా ఆమె ఓ నిర్ణయానికి వచ్చింది.

"మన కోట్ల ఆస్తి, ప్రేమ ఆకాష్ ఒక్కడికే చెందాలనుకోవడం సంకుచితత్వం అన్పిస్తోంది..." అంటూ తన మనసులోని ఆలోచన రాజేష్‌కి చెప్పింది సునంద.

ఎప్పటిలానే ఆమె చెప్పిన దాన్ని అతను ఆమోదించాడు.

ఆ తర్వాత రెండు నెలల్లో ఆ ఇంటి వెనుక, ఎనిమిది చక్కటి విశాలమైన గదులు సకల సౌకర్యాలతో తయారయ్యాయి.

ఓ ముప్పయ్ మంది చక్కగా నివసించవచ్చు అక్కడ.

సునంద నలుగురు ఆయాలను, ఓ అటెండరును నియమించుకుంది. తమ ఇంటికి దగ్గరలో ఉన్న ఓ గవర్నమెంటు స్కూలు వాళ్ళతో మాట్లాడి తన దగ్గర ఉండబోయే పిల్లల చదువుకు తగిన ఏర్పాట్లుచేసింది.

ఫండ్స్ లేక మూతపడే స్థితిలో ఉన్న ఆ అనాథాశ్రమంలో పిల్లలందర్నీ సునంద దత్తత తీసుకుంది. ఇంకొంతమంది వీధి బాలలను కూడా అక్కున చేర్చుకుంది.

ఆకాష్‌కే కాదు... వాళ్ళందరికి కూడా ఇప్పుడామె... "అమ్మ..." భవిష్యత్తులో ఆమె పిల్లల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఆమెది 'జగమంత కుటుంబం' మరి!